ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 09-12.2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. జాతీయ గేయం వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజ్యసభలో ఈరోజు చర్చ జరుగుతోంది.

2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు న్యూఢిల్లీలో 2023, 2024 సంవత్సరాలకు గాను విశిష్ట మాస్టర్ హస్తకళాకారులకు అవార్డులను ప్రదానం చేస్తారు.

3. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ మొదటి రోజున దాదాపు 2.43 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులతో ప్రభుత్వం 35 అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది.

4. భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య T20 క్రికెట్ సిరీస్ లోని తొలి మ్యాచ్ ఈరోజు సాయంత్రం కటక్, బారాబతి స్టేడియంలో జరుగుతుంది.

-----------------------------

**LS - RS – DISCUSSION**

జాతీయ గేయం వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజ్యసభలో ఈరోజు చర్చ జరుగుతుంది. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజీజు ఈరోజు న్యూఢిల్లీలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... వందేమాతరంపై రెండు రోజుల పాటు జరిగే చర్చను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని తెలిపారు. ఇదిలా ఉండగా, లోక్ సభలో ఎన్నికల సంస్కరణపై చర్చ జరుగుతుంది.

**NSD**

-------------------------

**MANIPUR-NATIONAL HANDICRAFT AWARD**

మణిపూర్‌కు చెందిన ముగ్గురు కళాకారులకు జౌళి మంత్రిత్వ శాఖ జాతీయ హస్తకళ పురస్కారాలను ప్రదానం చేయనుంది. అవార్డుల పంపిణీ నేడు న్యూఢిల్లీలో జరుగుతుంది. జౌళి మంత్రిత్వ శాఖ ప్రకారం, జాతీయ హస్తకళ అవార్డు 2023, 2024 సంవత్సరాలకు గాను వివిధ రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల నుండి ఎంపికైన 23 మంది నిపుణులైన హస్తకళాకారులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రదానం చేస్తారు. వారిలో మణిపూర్‌కు చెందిన ముగ్గురు హస్తకళల నిపుణులు లైష్రామ్ మెమిచా, యెంగ్‌ఖోమ్ ఒంగ్బీ ఇందిరా దేవి ఎ. బిమోలా దేవి లకు ఈ వేడుకలో అవార్డు ప్రదానం చేస్తారు.

**NSD**

--------------------

**NDA MEETING**

NDA పార్లమెంటరీ పార్టీల సమావేశం ఈరోజు న్యూఢిల్లీలో జరిగింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో సహా పలువురు మంత్రులు NDA పార్టీల పార్లమెంట్ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి బీహార్ శాసనసభ ఎన్నికల్లో విజయం సాధించినందుకు సభ్యులు ప్రధానమంత్రి మోదీని సత్కరించారు. ఈ సందర్భంగా పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజీజు మాట్లాడుతూ... దేశాభివృద్ధి కోసం NDA నేతలు మరింత వేగంగా పని చేయాలని ప్రధానమంత్రి కోరారని తెలిపారు.

బైట్ ... కిరణ్ రిజీజు

**NSD**

-------------------

**తెలంగాణ రైజింగ్– గ్లోబల్ సమ్మిట్:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భారత్ ఫ్యూచర్ సిటీ లో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో ఈ సాయంత్రం తెలంగాణా రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంటును ప్రభుత్వం విడుదల చేయనుంది. కాగా, సదస్సు రెండో రోజు పలు రంగాలపై చర్చలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా పర్యాటకం, మౌలిక సదుపాయాల విస్తరణ, రవాణా, క్రీడలు, సినిమా వంటి పలు రంగాలకు చెందిన ప్రముఖులు ఈ సెషన్స్ లో పాల్గొంటున్నారు.

**MSL**

-----------------------------

**TELANGANA-GLOBAL SUMMIT**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ మొదటి రోజున దాదాపు 2.43 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులతో 35 అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. ప్రతిష్టాత్మక తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో మొదటి రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో డీప్ టెక్, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్ వంటి పలు రంగాలపై ఒప్పందాలు కుదిరాయని రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది.

**NSD**

----------------------------

**తెలంగాణ తల్లి**

ఇదిలా ఉండగా తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని జిల్లాల కలెక్టరేట్లలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాలను ఆవిష్కరించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ వేదిక నుంచి వర్చువల్ గా ముఖ్యమంత్రి విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రజల అకాంక్షలను గుర్తించి UPA ప్రభుత్వం డిసెంబరు 9 న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర

ఏర్పాటును ప్రకటించిందనీ, ఆ ప్రకటన తెలంగాణా ప్రజలకు సంతోషాన్ని ఇచ్చి, ఆత్మగౌరవాన్ని నిలబెట్టిందనీ అన్నారు.

**MSL**

---------------------------

**DGCA-MEETING**

దేశంలోని విమానాశ్రయాలను సందర్శించి ప్రయాణికులకు కల్పిస్తున్న వసతులను, విమాన ప్రయాణ కార్యకలాపాలను ధృవీకరించాలని కేంద్ర విమానయాన మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులకు సూచించింది. ఈ సందర్శనలో వినియోగదారుల స్పందనలో ఏవైనా లోటుపాట్లను గుర్తించినట్లైతే వాటిని తక్షణమే పరిష్కరించాలని సూచించినట్లు సామాజిక మాధ్యమ పోస్టులో మంత్రిత్వ శాఖ పేర్కొంది. దేశంలో ప్రస్తుతం కొనసాగుతున్న విమానయాన సేవలపై కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అధ్యక్షతన నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష అనంతరం ఈ సూచనలు వెలువడ్డాయి. DGCA తో పాటు మంత్రిత్వ శాఖ కూడా ప్రస్తుత పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తోందని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

-----------------------------

**CRICKET - IND VS SA T20**

భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య 5 మ్యాచ్‌ల పురుషుల T20 క్రికెట్ సిరీస్ లో తొలి మ్యాచ్ ఒడిశాలోని కటక్‌లోని బారాబతి స్టేడియంలో ఈ రోజు సాయంత్రం 7 గంటలకు జరుగుతుంది. హార్దిక్ పాండ్యా, శుభ్‌మాన్ గిల్ ఇద్దరూ గాయాలనుండి కోలుకొని ఈ సిరీస్‌లో తిరిగి ఆడటానికి సిద్ధంగా ఉన్నారని భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపారు. కాగా, నైపుణ్య శరీర ధారుఢ్య శిక్షణల తర్వాత తాను ఇప్పుడు మ్యాచ్ ఆడటానికి సిద్ధంగా ఉన్నట్లు భారత T20 వైస్ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ BCCI విడుదల చేసిన వీడియోలో తెలిపారు.

**[BYTE - GILL]**

కాగా, సిరీస్‌లోని రెండవ మ్యాచ్ గురువారం చండీగఢ్‌లోని ముల్లాన్‌పూర్‌లో జరుగుతుంది. తరువాత మూడవ మ్యాచ్ ధర్మశాలలో, నాల్గవ మ్యాచ్ లక్నోలో, చివరి మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో జరుగుతుంది.

**NSD**

-----------------------------

**IMD-WEATHER**

ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఒడిశా, పంజాబ్, తెలంగాణ విదర్భలలో ఈరోజు చలిగాలులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (IMD) అంచనా వేసింది. అండమాన్ నికోబార్ దీవులలోని కొన్ని ప్రాంతాలలో పగటిపూట ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అస్సాం, మేఘాలయ, తూర్పు ఉత్తరప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, ఒడిశాలోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు దట్టమైన పొగమంచు పరిస్థితులు ఉంటాయని వాతావరణ సంస్థ అంచనా వేసింది.

**NSD**

---------------------

**SAGAR BANDHU-SRI LANKA**

ఆపరేషన్ సాగర్ బంధులో భాగంగా దిత్వా కారణంగా విపత్తును ఎదుర్కొన్న శ్రీలంకకు భారత సైన్యం తన మానవతా సహాయాన్ని కొనసాగిస్తోంది. కీలకమైన ఇంజనీరింగ్ సహాయాన్ని, అధిక నాణ్యత కలిగిన వైద్య సహాయాన్ని శ్రీలంక సైన్యం, అక్కడి పరిపాలనా యంత్రాంగాల సమన్వయంతో పంపిణి చేస్తోంది. శ్రీలంక రోడ్డు డెవలప్ మెంట్ అథారిటికి మద్దతుగా జాఫ్నాలో దెబ్బతిన్న పులియాం పొక్కాని వంతెన పునరుద్దరణకు వీల్డ్ ఎక్సవేటర్ సహాయంతో భారత సైన్య ఇంజనీరింగ్ టాస్క్ ఫోర్స్ పని చేస్తోందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

--------------------------

**NADDA-RAJASTHAN TB**

2015 - 2024 సంవత్సరాల మధ్య కాలంలో దేశంలో క్షయ వ్యాధి సంభావ్యత 21 శాతం తగ్గిందని, ఇది ప్రపంచవ్యాప్త సంభావ్యతతో పోలిస్తే దాదాపు రెండు రెట్లు ఎక్కువని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ టిబి నివేదిక 2025 ప్రకారం, దేశం ఇప్పుడు 90 శాతం చికిత్స సఫలవంతమైనదని పార్లమెంటు శీతాకాల సమావేశాల జరుగుతున్న సందర్భంగా నిన్న తనను కలిసిన రాజస్థాన్ పార్లమెంటు సభ్యులతో నడ్డా పేర్కొన్నారు.

**NSD**

------------------------------

**KASHI TAMIL SANGAMAM**

ఈ సంవత్సరం తమిళ కర్కలం అనే ఇతివృత్తంలో భాగంగా, కాశీ తమిళ సంగమం నాలుగవ సంచిక ప్రతినిధులు నిన్న వారణాసిలోని బంగాలి తోలా ఇంటర్ కాలేజీలో విద్యార్థులతో సంధానమై వారికి తమిళం బోధించారు. తమిళనాడు,  కాశీ మధ్య భాష, సంస్కృతి వారధిని అభ్యాసం, సంభాషణ, ఉమ్మడి వారసత్వం ద్వారా బలోపేతం చేశారు. కాశీ తమిళ సంగమం నాలుగో సంచికలో భాగమైన నాల్గవ బృందంగా వచ్చిన వ్యవసాయ బృందం, ఈరోజు హనుమాన్ ఘాట్‌లో ప్రసిద్ధ తమిళ కవి సుబ్రహ్మణ్య భారతి ఇంటిని సందర్శిస్తుంది. దీని తరువాత, ఈ బృందం మధ్యాహ్నం బనారస్ హిందూ విశ్వవిద్యాలయానికి చేరుకుని విద్యా సమావేశంలో పాల్గొంటుంది.

**NSD**

----------------------

**PM-DD SANSKRIT PROG**

దూరదర్శన్ లో ప్రసారమవుతున్న సుప్రభాతం కార్యక్రమంలో సంస్కృత భాషకి సంబంధించిన అంశాలు ఉండడం పట్ల ప్రధానమంత్రి నరేంద్రమోదీ హర్షం వ్యక్తం చేశారు. సంస్కృత భాష

భారత సంస్కృతి, ఆధ్యాత్మిక జీవనంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని సామాజిక మాధ్యమం పోస్టులో పేర్కొన్నారు. దూరదర్శన్ లో ప్రసారమవుతున్న సుప్రభాతం కార్యక్రమంలో సంస్కృత సుభాషితాలు సంస్కృతిని, విలువలను మేళవిస్తున్నాయని అన్నారు.

**NSD**

---------------------------

**JAPAN EARTHQUAKE**

ఈశాన్య జపాన్‌లో నిన్న రాత్రి 7.5 తీవ్రతతో కూడిన శక్తివంతమైన భూకంపం సంభవించింది. అమోరి ప్రాంతం తీరానికి దాదాపు 80 కి.మీ దూరంలో భూకంపం సంభవించిందని జపాన్ వాతావరణ సంస్థ తెలిపింది. ఈ ఘటనలో 20 మందికి పైగా గాయపడ్డారు. ఈ భూకంపం కారణంగా పసిఫిక్ తీరప్రాంత కమ్యూనిటీలలో సునామీ సంభవించగా దాదాపు 90 వేల మంది నివాసితులను ఖాళీ చేయమని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈశాన్య తీరం వెంబడి కొన్ని బుల్లెట్ రైలు సర్వీసులు నిలిపివేశారు.

**NSD**

---------------------------

**THAILAND-CAMBODIA**

థాయిలాండ్ సైన్యం కంబోడియాతో ఉన్న వివాదాస్పద సరిహద్దులో వైమానిక దాడులను నిర్వహించింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించారని ఇరు పక్షాలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్న నేపద్యంలో ఈ దాడులు జరిగాయి. థాయ్ సైనికులపై ఆయుధాలతో దాడి జరిగిందని, ఫలితంగా ఒక సైనికుడు మరణించాడని, నలుగురు గాయపడ్డారని తమ సైన్యానికి నివేదికలు అందాయని థాయ్ ఆర్మీ ప్రతినిధి వింథాయ్ సువారీ ఒక ప్రకటనలో తెలిపారు. మరో ప్రకటనలో, కంబోడియా రక్షణ మంత్రిత్వ శాఖ ఈ దాడులను ధృవీకరిస్తూ థాయ్ సైనిక దళాలు ప్రీహ్ విహార్ ప్రావిన్స్ లోని అన్ సెస్ ప్రాంతంలో ఈ ఉదయం కంబోడియా దళాలపై దాడి చేశాయని తెలిపింది. అయితే తాము దాడులకు ప్రతిస్పందించలేదని పరిస్థితిని అప్రమత్తంగా అత్యంత జాగ్రత్తగా పర్యవేక్షిస్తూ ఉన్నామని

పేర్కొంది.

**NSD**

---------------------------

**SSN DP-I 09.12.2025**

**SAGAR BANDHU-SRI LANKA**

As part of Operation Sagar Bandhu, the Indian Army is continuing its sustained humanitarian assistance to Sri Lanka in the aftermath of Cyclone Ditwah. India has been delivering critical engineering support and high-quality medical care in close coordination with the Sri Lankan Army and the civil administration. The Ministry of Defence informed that the Indian Army's Engineer Task Force (ETF) has begun the retrieval and de-launching of the damaged Puliyampokkanai Bridge in Jaffna, using a wheeled excavator to support Sri Lanka's Road Development Authority (RDA). It added that the task is progressing swiftly and is expected to be completed by tomorrow, with the first Bailey bridge likely to be launched by the 13th of this month.

**PRIYA/1011HRS**

**SSN : PAWAN DPP 09.12.2025**

**NDA MEETING**

The NDA Parliamentary party meeting was held at the Parliament House complex in New Delhi today. Prime Minister Narendra Modi, Home Minister Amit Shah, Defence Minister Rajnath Singh, BJP President J P Nadda, Information and Broadcasting Minister Ashwini Vaishnaw, External Affairs Minister Dr Jaishankar, JDU MP Sanjay Jha, Rashtriya Lok Morcha chief Upendra Kushwaha, NCP MP Praful Patel and other NDA MPs were present in the meeting. During the meeting, Prime Minister Modi was felicitated by the NDP MPs for the alliance' victory in Bihar Assembly elections.

Talking to reporters after the meeting, Parliamentary Affairs Minister Kiren Rijiju said, during the meeting all NDA leaders congratulated the Prime Minister for the NDA's victory in the Bihar elections. He said, Prime Minister asked NDA leaders to work with more speed for the development of the country. Mr Rjiju informed that the Prime Minister emphasised to undertake reforms across all sectors to ease the public's lives and ensure they did not face problems. He said that Prime Minister Modi also urged the MPs to connect with the youth.

**(BYTE - KIREN RIJIJU)**

**SSN DP-I 09.12.2025**
**PM-DD SANSKRIT PROG**

Prime Minister Narendra Modi today highlighted the enduring relevance of Sanskrit in India’s cultural and spiritual life, noting its daily presence in Doordarshan’s Suprabhatam program. In a social media post, he observed that each morning the program features a Sanskrit subhāṣita (wise saying), seamlessly weaving together values and culture.

**SAKLEN/1102**

**SSN DP-I 09.12.2025**
**DGCA-MEETING**

The Ministry of Civil Aviation has instructed its senior officials to visit airports to verify airline operations and passenger-oriented services. The ministry said in a social media post that during the visit if any shortcomings identified, including feedback received from passengers, are to be addressed and rectified immediately. This instruction was given during a high-level review meeting chaired by Civil Aviation Minister, K Ram Mohan Naidu in New Delhi for a comprehensive assessment of the on-going situation. The Ministry said, along with the DGCA it has been closely tracking the situation at all airports in real time since the 3rd of this month, following disruptions caused by IndiGo’s operations.

**SHIVANG/AARZOO/1108**

**SSN : PAWAN DPP 09.12.2025**

**LS - RS - DISCUSSION**

Rajya Sabha will take up the discussion on the 150th Anniversary of the National Song Vande Mataram. Talking to reporters in New Delhi, Parliamentary Affairs Minister Kiren Rijiju said that Union Home Minister Amit Shah will lead the two day discussion on Vande Mataram. The national song was written by Bankimchandra Chatterji in 1875.

While the Lok Sabha will take up the discussion on election reforms.

**<><>DIPENDRA/SANJEEV/1056 HRS**